మనం
కృష్ణా / గుంటూరు
ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు
బుధవారం । 18 । మార్చి । 2026 । పేజీలు: 8

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన గుంటూర్ కలెక్టర్

8 లో



# సేంద్రియ సాగు బేష్...

4 లో



- సేంద్రియ సాగుకు చేయూత ఇవ్వాలి
- ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలి
- కీలక ప్రగతి సూచికల (కేపీఐ) సాధనలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

జిల్లాను సేంద్రియ వ్యవసాయ ఉత్పతులకు హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషిచేయాలని, ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన 555 బ్రాంచ్ల ద్వారా అందుతున్న సేవలు, వివిధ బ్యాంకింగ్ సూచికల్లో పురోగతి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన తదితరాలపై చర్చించారు.

-విజయవాడ, మనంబ్యూరో



## తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు

- పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి
- మధ్యాహ్న భోజనం నాణ్యత స్వయంగా పరిశీలన
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలు చేపట్టాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి
- దీనిలో రాజీ పడేది లేదు
- మంత్రి నారా లోకేష్

5 లో



-విజయవాడ, మనంబ్యూరో

## మహిళా శక్తితోనే దేశం పురోగతి

- మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎక్కువ ప్రాతినిధ్యం వహించాలి
- మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శైలజ



4 లో

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...

## రోహిత్ శర్మ, ప్యాడీడీ అప్టాన్ భాగస్వామ్యంలో ఆర్ఎస్ కోడ్‌ను వెల్లడించిన రాయల్ స్టాగ్




**గాంధీనగర్ మార్చి 17 మనం న్యూస్:** క్రికెట్ జ్వరం తారాస్థాయిలో ఉన్న సమయంలో, సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ త్రాగునీరు రాయల్ స్టాగ్ కోడ్ ఆఫ్ లార్జ్ (ఆర్ఎస్ కోడ్)ను ఆవిష్కరించింది. ఇది బ్రాండ్ అంబాసిడర్, టీం ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, మెటల్ కండిషనింగ్ కోచ్ ప్యాడీ అప్టన్ లతో కూడిన మొదటి డేటా ఆధారిత కార్యక్రమం. విజయాన్ని డీకోడ్ చేయడానికి విజయాన్ని సంబరం చేయడానికి మించి వెళ్తుంది. రెండు ఐసీసీ టీ20 ప్రపంచ కప్పులను గెలిచిన ఏకైక భారతీయుడు రోహిత్ శర్మ, భయం లేని వ్యక్తిత్వం, విజయాన్ని ప్రతిబింబిస్తాడు. జీవితాన్ని తనదైన విధానంలో జీవించడం, ప్రామాణికమైనది. రాయల్ స్టాగ్ గొప్పగా జీవించే సిద్ధాంతానికి పూర్తి అనుగుణంగా ఉంటుంది. ఆర్ఎస్ కోడ్ అనేది రోహిత్ శర్మ లోతైన డేటా విశ్లేషణ ఫలితం. ఇది రాయల్ స్టాగ్ బ్రాండ్ స్ఫూర్తితో కలిపి డేటా సైన్స్ ను వినియోగించి ఈ క్షణంలో జీవించడం, గొప్పగా జీవించడం సిద్ధాంతాన్ని సంబరం చేసుకోవడం చుట్టూ కేంద్రీకరించబడింది. ఈ ప్రక్రియ విజయాన్ని డీకోడింగ్ చేయడానికి పునాది వేసే నాలుగు విలక్షణమైన వ్యక్తిత్వ లక్షణాలను వెల్లడించింది. ఈ లక్షణాలు ప్రతి వ్యక్తికి విలక్షణంగా ఉంటాయి. నాలుగు నిర్వచించబడే లక్షణాలు రోహిత్ విజయానికి నిరంతరంగా మద్దతునిస్తున్నాయి. లక్షణాలు రాయల్ స్టాగ్ దీర్ఘకాలం సిద్ధాంతాన్ని నిజంగా ప్రతిబింబిస్తున్నాయి. పూర్తి కార్యక్రమానికి విశ్వశనీయతను తీసుకురావడానికి, కార్యక్రమానికి సబ్జెక్ట్ నిపుణుడిగా, పెర్ఫార్మెన్స్ డేటాను అర్థవంతమైన ఆలోచనలుగా అనువాదం చేసిన కాంపైన్ ప్యాడీ అప్టాన్ ను చూపిస్తుంది.

# ముందస్తుగా ఖరీఫ్ సాగు చేపట్టండి

- **మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాధ్**

**ఇబ్రహీంపట్నం, మార్చి 17, (మనం న్యూస్)ః** రైతులు సాధ్యమైనంత ముందస్తుగా ఖరీఫ్ సాగు చేపట్టాలని, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని, వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు రైతుల నివాసాలకు వెళ్లి వారిని స్వయంగా పలుకరించారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' నగదు రూ.20 వేలు జమ అయిందా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు.. అలానే ఎరువులు సక్రమంగా అందుతున్నాయా అంటూ అడిగారు. ఎన్ని బస్తాలు ధాన్యం పండించారని, సకాలంలో ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించారా అని




ప్రశ్నించారు. దీనిపై రైతులు సమాధానమిస్తూ ఎకరాకు 40 కట్టలు ధాన్యం పండించామని, దాన్ని అమ్మిన సొమ్మును సకాలంలో తమకు జమ చేశారని, ఎరువులు కూడా కొరత లేకుండా 18 కట్టలు వచ్చాయని, 'అన్నదాత సుఖీభవ' పథకం కింద 20 వేల రూపాయలు జమ చేశారని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు రైతులకు సాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా కాల్వలకు ముందుగానే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజవర్గంలో అత్యవసరంగా చేయాల్సిన పనులన్నీ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఆరోగ్య కేంద్రాలతో అందుబాటులో వైద్యం



- **మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**ఇబ్రహీంపట్నం, మార్చి 17, (మనం న్యూస్)ః** పల్లెల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుమాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రధాన లక్ష్యమన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.9.35 కోట్లతో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతు సమస్యలను మంత్రి అచ్చం
# దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, మార్చి 17 మనం న్యూస్ ః** మొక్కజొన్న రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలభించేలా తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు దృష్టికి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మొక్కజొన్న రైతు సమస్యలను తీసుకువెళ్లారు.ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామంలో మొక్కజొన్న పంట పొలాలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాజగోపాల్, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. మొక్కజొన్న పంటకు మార్కెట్లో కేవలం రూ.1700 ధర మాత్రమే లభిస్తుండగా, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2400గా ఉందని రైతులు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందనే రైతుల ఆవేదనను ఎమ్మెల్యే రాజగోపాల్ గుర్తించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాజగోపాల్ జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారు 17 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి అచ్చం నాయుడు , ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా రైతుల నుంచి ఇదే డిమాండ్ వస్తోందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, మంగొల్లు సొసైటీ చైర్మన్ బొల్లం పురుషోత్తం, మాజీ సర్పంచ్ కాకనబోయిన పాండు రంగారావు, వడ్డంపుడి అచ్చయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ పట్టణ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, మార్చి 17 మనం న్యూస్ః** జగ్గయ్యపేట పట్టణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కమిటీ ఐ వి ఎఫ్ అధ్యక్షులు, కార్యదర్శి వీరవల్లి శ్రీనివాసరావు, రాయపూడి రమేష్, కోశాదికారి కర్లపాటి వెంకటేశ్వర్లు (కొండ ) , వైస్ ప్రెసిడెంట్ స్వామి కృష్ణ జిల్లా కార్యదర్శి కంభం పాటి రవి కుమార్, జిల్లా యాత్ కోశాదికారి చౌట రమేష్ ను మంగళవారం శాసన సభ్యులు శ్రీరాం తాతయ్య వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఐ. వి ఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ వైస్ ప్రెసిడెంట్ పేరూరి వెంకట లక్ష్మి నరసింహారావు, ఐ వి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా కోశాదికారి పెనుగొండ రామ కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి గా అల్లి రవిచంద్

**జగ్గయ్యపేట, మార్చి 17 మనం న్యూస్ః** జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు అల్లి రవిచంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఉక్కు కళా వేదికలో మంగళవారం క్లబ్ అధ్యక్ష ఎన్నిక జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అల్లి రవి చంద్, కార్యదర్శిగా సందల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు గా మైలా విజయపాల్, కాకనబోయిన శివరామకృష్ణ ,ట్రెజరర్ గా షేక్ నజీర్ మీరా, జాయింట్ సెక్రెటరీల గా ఆరుద్ర నాగేశ్వరరావు, ఆశీర్వాదంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కే ఆనంద్ బాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పెద్దలు ముత్యాల సైదేశ్వరరావు, ఎలదండి శ్రీనివాసరావు, కట్ట గురవయ్య. కటకం లక్ష్మీనరసింహ ప్రసాద్, జూటూరు అప్పారావు తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఆత్మీయ సత్కారం చేశారు.



### జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో

# యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థుల ప్రతిభ



మైలవరం, మార్చి 17 మనం న్యూస్: నెల్లూరు ఏ సి సుబ్బా రెడ్డి స్టేడియంలో 14 15 మార్చి 2026 తేదీలలో నిర్వహించిన 13 వ సీనియర్ సౌత్ జోన్ జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ చాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి మూడవ స్థానం సాధించింది. ఈ జట్టులో లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కు చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరచడానికి కాలేజ్ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ విజయంపై కాలేజ్ ప్రిన్సిపాల్ కె. అప్పారావు ఆనందం వ్యక్తం చేస్తూ జట్టు సభ్యులను ఫిసికల్ ఎడ్యుకేషన్ విభాగాడిపతి ఎన్. వి. రాజ్ కుమార్, అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో విజేతలుగా సాధించడం కాలేజ్కి గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడలలో నిరంతరం శిక్షణ మరియు ప్రోత్సాహం అందిస్తూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న ఎన్. వి. రాజ్ కుమార్, ని కాలేజ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి మరియు ప్రిన్సిపాల్ కె.అప్పారావు ప్రశంసించారు. జట్టు సభ్యులుగా ఎస్కే. జాన్ బాష్(సి ఎస్ ఈ) ,టి. అరవింద్ (ఐ టి),ఎన్.రోహిత్ కెవిన్ (సి ఎస్ ఈ), ఎ.సాయి కిరణ్ రెడ్డి(సి ఎస్ ఈ),బి. వినోద్ కుమార్ (సి ఎస్ ఈ) ,బి. నటరాజు (మెక్) తదితరులు పాల్గొని అద్భుత ప్రదర్శనతో రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారు. ఈ జట్టుకి మేనేజర్ గా ఎం టి ఆర్ జిల్లా కార్యదర్శి ఎస్ కృష్ణా మేనేజర్ కమ్ కోచ్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి ,ప్రిన్సిపాల్ కె.అప్పారావు విజేతలైన జట్టును అభినందించి ట్రోఫీని అందజేశారు.

### కంచికచర్ల మండలంలోని శివాలయం

# భూములు పదిలంగానే ఉన్నాయి



• తహసీల్దార్ నరసింహారావు

కంచికచర్ల, మార్చి 17(మనం న్యూస్)ః కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల, కంచికచర్ల గ్రామాల్లో ఉన్న శివాలయం భూముల రికార్డులన్నీ సక్రమంగానే ఉన్నాయని, ఒక్క సెంటు భూమి కూడా అన్యాక్రాంతం కాలేదని స్థానిక తహసీల్దార్ సిహెచ్. నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఓ ప్రముఖ దినపత్రికలో కంచికచర్ల పరిటాల గ్రామాల్లోని శివాలయం భూములు అన్యాక్రాంతం అయ్యాయని వార్త ప్రచురించబడినది. దీనికి నందిగామ షాడో ఎమ్మెల్యే పాత్ర ఉందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మండల కేంద్రమైన కంచికచర్ల గ్రామంలోని శివాలయం భూములను రికార్డులను విలేకరులకు అందజేశారు. ఈ రికార్డుల ప్రకారం కంచికచర్లలో ఖాతా నెంబర్ 1612లో సర్వే నంబర్ 324 లో 21.47 ఎకరాలు, 103/3 లో 0.75 ఎకరాలు, 112-1లో 0.42 ఎకరాలు, 103-1సి లో 0.70 ఎకరాలు, 373-2లో 3.61 ఎకరాలు, 373-1అ లో 4.14 ఎకరాలు, 112-3లో 6.12 ఎకరాలు, 103-1అ లో 7.35 వివరాల భూమి ఉన్నదన్నారు. అదేవిధంగా పరిటాల గ్రామంలోని పట్టా నెంబర్ 1136 లో ఎల్ పి ఎమ్ నెంబర్ 25.71 ఎకరాలు, ఎల్ పి ఎమ్ నెంబర్ లో 1.18 ఎకరాల వంతున భూమి రికార్డులలో భద్రంగా ఉందని తహసిల్దార్ నరసింహారావు చెప్పారు. ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో ఆఫీసులో ఫైరింగ్ జరిగిందని దాని వలన రికార్డులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని తహసీల్దార్ చెప్పారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండా పత్రికలలో వార్తలు ప్రచురించడం సోచనీయమన్నారు.

# నిందితులను కాపాడేందుకే జగన్ యత్నం

• ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ధ్వజం



కంచికచర్ల,మార్చి 17(మనం న్యూస్ )ః నాలుగేళ్ళు గడచినా, ఇప్పటికీ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంత బాబును కాపాడేందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ఆరోపించారు. మంగళవారం విజయవాడలోని బోర్డు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2022 మే 19 వ తేదీన డ్రైవర్ సుబ్రహ్మణ్యం డోర్ డెలివరీ సంఘటన జరిగిందని, అనంతబాబే తాను డ్రైవర్ ను హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ సమక్షంలో అంగీకరించాడని, ఐనా అనంతబాబును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించేందుకు జగన్ కు మనసు రావటం లేదని విమర్శించారు. వైకాపా హయాంలో జైలులో అనంతబాబుకు రాచ మర్యాదలు, జైలు బయట గజమాలలు, పాలాభిషేకాలు చేశారని గుర్తు చేశారు. జగన్ కు కత్తులు పట్టుకునే వారంటే, కుత్తుకలు కోసే వారంటే మహా ఇష్టంగా ఉందని ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ పదవిని అడ్డుపెట్టుకుని అనంతబాబు భార్య సిట్ విచారణకు సహకరించకుండా 'ఏమో, నాకు తెలియదు గుర్తు లేదు, మర్చిపోయాను' అనే వైకాపా స్క్రిప్ట్ చదువుతోందన్నారు. గత ఐదేళ్ళ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం దర్యాప్తు, కల్తీ లడ్డుపై విచారణ, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసుల్లో నిందితులందరిదీ ఇదే మాట అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యం కు న్యాయం జరగాలని సిట్ దర్యాప్తు వేసినా, సిట్ ఎ 2 గా భార్య లక్ష్మీ దుర్గ సాక్ష్యాధారాలను అనుబంధ చార్జిషీట్ లో ప్రవేశ పెట్టినా, కోర్టు అరెస్ట్ వారెంట్ ఇచ్చినా కేవలం ఎమ్మెల్సీ పదవి కారణంగానే నిందితులు తప్పించుకుంటున్నారని చెప్పారు. అనంత బాబుకు ఒక్క క్షణం కూడా ఎమ్మెల్సీ గా ఉండే అర్హత లేదని, జగన్ వెంటనే పదవి నుంచి తొలగించాలని, పార్టీ నుంచి బహిష్కరించాలని బాలకోటయ్య డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో అమరావతి బహుజన జెఏసి నాయకులు మామిడి సత్యం, కాపు నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, అమరావతి ఉద్యమ నాయకులు కుమ్మరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సేవాభావంతోనే సమాజాభివృద్ధి




• జీజీహెచ్లో యూత్ టైం బ్యాంక్
• వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం
• సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మార్చి, 17,(మనం బ్యూరో)ః జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూత్ టైం బ్యాంకు సేవలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం న్యూ జీజీహెచ్లో యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి చేయూతతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఓపీడీ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ, స్కానింగ్ బ్లాక్ తదితర ప్రాంతాల్లో యూత్ టైం బ్యాంక్ విధానం కింద యువత అవసరమైన వారికి సేవలు అందించనుంది. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులు తదితరులు అవసరమైన వైద్య సేవలు పొందడంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 20 నుంచి 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రోజూ సేవలు అందిస్తారు. టైం బ్యాంకు విధానంలో సేవలు అందించే వారికి ఇంటర్నిప్లో ప్రత్యేక మార్కులు కూడా ఇచ్చేందుకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువత అవసరమైన వారికి సేవలు అందించేందుకు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. యూత్ టైం బ్యాంక్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం పెంపొందడమే కాకుండా, సమాజంలో పరస్పర సహకారం బలపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చూపుతున్న సేవాస్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, ఆర్ఎంవో డా. పద్మావతి, ఆంధ్ర లయోలా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి సభ్యులు, యువజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దక్షిణ భారతదేశంలో 48 శాతం డెలివరీ భాగస్వాములు ఈవీలకు మారేందుకు సిద్ధమని వెల్లడించిన ఫ్లిప్కార్ట్ అధ్యయనం



గాంధీనగర్ మార్చి 17 మనం న్యూస్: భారతదేశానికి చెందిన స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్ప్లేస్ ఫ్లిప్కార్ట్, లాస్ట్-మైల్ లీప్: భారతదేశపు ఎలక్ట్రిక్ మొబిలిటీ పరివర్తనను వేగవంతం చేయడానికి డెలివరీ ఫ్లీట్లను బలోపేతం చేయడం అనే వైట్పేపర్ను విడుదల చేసింది. ఈ నివేదిక దేశవ్యాప్తంగా 6,000 మందికి పైగా విష్ మాస్టర్స్, అంటే, డెలివరీ భాగస్వాములపై నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించబడింది. ఈ అధ్యయనం ప్రకారం, దక్షిణ భారతదేశంలోని డెలివరీ భాగస్వాములు ఎలక్ట్రిక్ వాహనాలకు మారడానికి గట్టి ఆసక్తి చూపుతున్నారు. సర్వేలో పాల్గొన్న దక్షిణ ప్రాంతానికి చెందిన వారిలో సుమారు 48 శాతం మంది ఈవీలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడైంది. ఈ ఫలితాలు, దక్షిణ భారత డెలివరీ ఎకోసిస్టమ్లో ఎలక్ట్రిక్ మొబిలిటీపై వేగంగా పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తున్నాయి. రైడర్లు ఈవీలను స్వీకరించడం ద్వారా లభించే ఆర్థిక, ఆపరేషనల్ ప్రయోజనాలను ఎక్కువగా గుర్తిస్తున్నట్లు ఈ నివేదిక తెలియజేస్తోంది. ఈ అధ్యయనం ప్రకారం, డెలివరీ భాగస్వాముల్లో ఈవీలను స్వీకరించాలనే ఆసక్తి గణనీయంగా కనిపిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈవీ వినియోగం పరిమితంగానే ఉంది. సుమారు 94.3 శాతం డెలివరీ భాగస్వాములు ఇప్పటికీ పెట్రోల్ ఆధారిత టూ-వీలర్లపైనే ఆధారపడుతున్నారు. ఈ ఫలితాలు చూస్తే, ఆసక్తి, వాస్తవ వినియోగం మధ్య ఉన్న అంతరం ప్రధానంగా ప్రవర్తనా సమస్యల వల్ల కాకుండా నిర్మాణాత్మక అడ్డంకుల వల్ల ఏర్పడుతున్నదని సూచిస్తున్నాయి.

## నేడు ముస్లిం సోదరులకు వైసిపి ఇఫ్తార్ విందు

- పాల్గొననున్న మాజీ సిఎం వైయస్ జగన్

విజయవాడ, మార్చి,17,మనం ప్రతినిధిః పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని విజయవాడలో వైఎస్సార్సీపీ నిర్వహించే ఇఫార్ విందులో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ నేడు పాల్గొననున్నారు. ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యే ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి వైయస్ జగన్ ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొంటారు. రంజాన్ మాసం సోదరభావం, సామరస్యం, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ ఈ ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్సీపీ నేతలు తెలిపారు. విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ వేదికగా జరిగే ఈ ఇఫ్తార్ విందులో



పాల్గొనేందుకు సాయంత్రం 6 గంటలకు వైయస్ జగన్ విజయవాడ చేరుకుంటారు, కార్యక్రమం అనంతరం తిరిగి అక్కడి నుంచి తాడేపల్లి బయలుదేరుతారు.

## కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులను సన్మానించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



నందిగామ,మార్చి,17,(మనం న్యూస్)ః వైసిపిలో నాయకులకు,కార్యకర్తలకు సముచితస్థానం ఎప్పుడు ఉంటుందని మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. నందిగామ మున్సిపాలిటీ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో గెలుపొంది, పార్టీ మారకుండా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితులు తారుమారైన, అధికారం కోల్పోయిన అధికార పార్టీ ప్రలోభాలకు లోనవ్వకుండా చివరివరకు పార్టీకి అండగా నిలిచిన కౌన్సిలర్లు ఓర్సు లక్ష్మీ , పాకాలపాటి కృష్ణ , షేక్ యాకుబ్ అలీ, కోఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, షేక్ జాఫర్, షేక్ తెహరోన్నిసబేగంల సేవలను కొనియాడారు. వీరందరికీ పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. అనంతరం నాయకులు వారి అనుభవాలను అందరితో పంచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగు బేష్..




- సేంద్రియ సాగుకు చేయూత ఇవ్వాలి
- ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలి
- కీలక ప్రగతి సూచికల (కేపీఐ) సాధనలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

(విజయవాడ,మార్చి, 17,మనం ప్రతినిధి)ః జిల్లాను సేంద్రియ వ్యవసాయ ఉత్పతులకు హబ్గా తీర్చిదిద్దే క్రమంలో ఆర్గానిక్ ఫార్మింగ్ను ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషిచేయాలని, ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కవి ుటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన 555 బ్రాంచ్ల ద్వారా అందుతున్న సేవలు, వివిధ బ్యాంకింగ్ సూచికల్లో పురోగతి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన తదితరాలపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 83,500 కోట్లు లక్ష్యం కాగా డిసెంబర్ 31 నాటికి రూ. 88,269 కోట్ల పంపిణీతో 106 శాతం మేర లక్ష్యాన్ని సాధించినట్లు ఎల్డీఎం వివరించారు. ప్రాధాన్య రంగంలో 79 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 123 శాతం మేర చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలికి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రకృతి సాగు ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువైందని.. భవిష్యత్తు అంతా ఆర్గానిక్ ఉత్పత్తులదేనని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే 50 వేల ఎకరాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్ జరుగుతోందని.. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో లక్షకు పైగా ఎకరాల్లో ఈ విధానం అమలు దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఫార్మింగ్ రైతులకు రుణ



మద్దతు అందించాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయం, పశుసంవర్ధక, ఎంఎస్ఎంఈల అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలన్నారు. పీఎంఈజీపీ, ముద్రా, పీఎం విశ్వకర్మ, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) తదితర పథకాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులు భాగస్వాములుగా వ్యవహరించి, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి రుణాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) సాధనలో బ్యాంకులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని చెప్పారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, స్వయం సహాయక మహిళా సంఘాలు, యువతకు ఆర్థిక సహాయం అందించడంపై దృష్టిసారించాలని సూచించారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి సమష్టి కృషి అవసరమన్నారు. కౌలు రైతులకు రుణాలకు సంబంధించిన లక్ష్యాలను కూడా చేరుకునేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గుంటుపల్లిలోని రైజ్ కేంద్రం కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో బ్యాంకింగ్ పాత్రను వివరించారు. కృత్రిమ మేధ (ఏఐ )వంటి సాంకేతిక నైపుణ్యాలు మహిళా పారిశ్రామికవేత్తల జీవితాల్లో ఎలాంటి మార్పులకు కారణమవుతాయనే అంశాన్ని కూడా వివరించారు. సమావేశంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యతరంగ నాబార్డు పొటన్షియల్ లింక్డ్ రుణ ప్రణాళిక (రూ. 39,038 కోట్లు)ను ఆవిష్కరించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఆర్బీఐ మేనేజర్ రాజేష్ కుమార్ కుంద్, నాబార్డు డీడీఎం ప్రథ్వి, ఎల్డీఎం కె.ప్రియాంక, ఆర్సేతి డైరెక్టర్ అమరేశ్వర్రెడ్డి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

# మహిళా శక్తితోనే దేశం పురోగతి

- మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల్లో ఎక్కువ ప్రాతినిధ్యం వహించాలి
- మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శైలజ

అమరావతి,మార్చి,17(మనం ప్రతినిధి)ః మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నప్పుడే మహిళ సాధికారత సాధ్యంమని,చదువుకునే పెళ్లయిన మహిళలకు మెటర్నటి లీవ్స్ మంజూరు పార్లమెంట్, అసెంబ్లీలలో ప్రాతినిధ్యం పెరగాలి ఎపి మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రామపాటి శైలజ పేర్కొన్నారు. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంచుకొని స్వతంత్రంగా వ్యవహరించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుంది. అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో సొసైటీ



ఫర్ పబ్లిక్ లా అండ్ గవర్నెన్స్ విట్ ఏపీ- స్కూల్ ఆఫ్ లా వారు నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే మహిళలు, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు సాగుతున్నారని ఇంకా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం ఇంటి నుండే మొదలు కావాలన్నారు. ఆడ,మగ అనే తేడా లేకుండా సమానంగా చూసే సంస్కృతి పెంపొందించాలన్నారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నప్పటికీ పదవుల్లో ఆడవారు ఉన్న పెత్తనం మాత్రం మగవారి చేతిలో సాగుతుందని ఈ విధానానికి స్వస్తి పలికి మహిళల స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. చదువుకునే మహిళలకు వివాహమైనప్పుడు వారి విద్యకు ఆటంకం కలగకుండా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో మెటర్నటీ లివ్స్ ను మంజూరు చేయాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని చట్టాలు చేసే చట్టసభల్లో కీలక భూమిక పోషించాలన్నారు. మహిళల రక్షణ, సంరక్షణ ఏ ఒక్కరి బాధ్యత కాదని అది సమాజం మొత్తం సమిష్టి బాధ్యతన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలైన బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు, సోషల్ మీడియా మిస్ లీడ్స్ వంటి అంశాలకు వ్యతిరేకంగా మహిళా కమిషన్ పనిచేస్తుందని సమాజం కూడా వీటికి వ్యతిరేకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనేది అత్యంత కీలకమైనది.మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి మరియు దేశ నిర్మాణానికి కూడా బలమైన పునాదులుగా నిలుస్తారన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మహిళల హక్కులను కాపాడేందుకు, వారికి న్యాయం అందించేందుకు, భద్రతను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. మహిళల సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాకుండా వారికి అవగాహన కల్పించడం కూడా మా ముఖ్య బాధ్యతగా భావిస్తున్నామన్నారు.



# మార్కెట్ కమిటీల చైర్మన్ లకు చెక్ పవర్ పునరుద్ధరించాలి



## మంత్రి లోకేష్ కు విన్నవించిన చైర్మన్లు

అమరావతి, మార్చి 17(మనం ప్రతినిధి): రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లకు చెక్ పవర్ ను పునరుద్ధరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు వ్యవసాయ కమిటీల చైర్మన్లు విన్నవించారు. మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్ ను రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ ల సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ కు వివరించారు. కమిటీల బలోపేతానికి, క్షేత్రస్థాయిలో మరిన్ని సేవలలో భాగస్వామ్యం కల్పించాలని కోరుతూ, ప్రభుత్వ నియమ బంధనలలో మార్పులు చేయాల్సిన పరిస్థితులను సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు మంత్రికి వివరించారు. కమిటీల ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల పై పన్నుల వసూలు, గౌరవ వేతనాలు, డొంకరోడ్ల, నిర్మాణాలకు నిధులు మంజూరు,మార్కెట్ కమిటీ నిధుల నుండి సీఎంఎఫ్ 25 శాతం,20 శాతం పెన్షన్ కాంట్రిబ్యూషన్ పై నియంత్రణ తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రైతు శ్రేయస్సు లక్ష్యం గా మార్కెట్ కమిటీ లు అభివృద్ధి చేసేలా మార్కెట్ కమిటీల చైర్మన్ ల కు చెక్ పవర్ పునరుద్ధరణ చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ల పరిధిలో లింకు (పుంత) రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు.మార్కెట్ కమిటీ చైర్మల కాల పరిమితి 3 సంవత్సరాలు ఉండేలా నిబంధనలు సవరించాలని మంత్రి లోకేష్ కు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లకు హోదాలో అలవెన్సులు తేడా లేకుండా ఒకేలా ఉండేలా తెలంగాణా ప్రభుత్వం జి.ఓ యం.యస్. నెం. 28, తే. 26-02-2018 తరహాలోనే ఏపీలో కూడా అమలు జరిగేలా చూడాలని అన్నారు.రైతు బజార్ల పర్యవేక్షణ మార్కెట్ యార్డు చైర్మన్ ల కు ఉండేలా చేయాలన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ లకు జిల్లా స్థాయితోపాటు, నియోజకవర్గ పరిధిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ వర్తించేలా చేయాలని మంత్రి నారా లోకేష్ దృష్టికి మార్కెట్ కమిటీల చైర్మన్ ల సంఘం ప్రతినిధులు తీసుకువెళ్లారు.ఈ విషయం పై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు మార్కెట్ కమిటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అమర్నాథ్ యాదవ్, ఏరువా శ్రీనివాసులు, బర్రా వాసు, కదిలండీ రామచంద్ర రాజు, కిరణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: కోగంటి



కంచికచర్ల, మార్చి 17(మనంన్యూస్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు కేంద్రాన్ని డిమాండ్ చేసారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కోరుతూ బిఎల్ నరసింహులు 41 రోజుల క్రితం ఉమ్మడి కృష్ణాజిల్లాలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం కంచికచర్ల చేరుకుంది. బిఎల్ నరసింహులుకు మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు , పలువురు టీడీపీ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) మాట్లాడుతూ , సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత కార్మికుడైన బిఎల్ నరసింహులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కు కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ప్రకటించాలని కోరుతూ పాదయాత్ర చేయడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్ ,బూతు కన్వీనర్ వాసు బర్రె , పట్టణ పార్టీ అధ్యక్షులు మేడిద శ్రీనివాసరావు,ఎర్రంరెడ్డి విష్ణు, ఓర్సు రాజేష్ ,బాలయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్

- మధ్యాహ్న భోజనం నాణ్యత స్వయంగా పరిశీలన
- తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరిక
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలు చేపట్టాలని ఆదేశం

మైలవరం మార్చి 17 మనం న్యూస్: స్థానిక దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల మధ్యాహ్న భోజనం బాగాలేదంటూ పాఠశాల హెచ్ఎం డ్రామా ఆడించిన ఘటన నేపథ్యంలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం నాణ్యతపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పారు. ఘటన జరిగిన రోజు, అంతకు ముందు భోజనం ఎలా ఉందని విద్యార్థులను మంత్రి అడిగారు. భోజనం బాగాలేకపోతే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఆ తర్వాత భోజనం నాణ్యతపై లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు. ఇంకోసారి తప్పు జరగకుండా చూసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇటీవల మధ్యాహ్న భోజనం సరిగా లేదంటూ ఆహారాన్ని విద్యార్థులు డస్ట్ బిన్ లో పడేసిన ఘటనపై సిబ్బందిని ఆరా తీశారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలిస్తున్నారా అని వాకబు చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు.



### తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మీపై పవిత్ర బాధ్యత ఉంది. చిన్న సమస్య ఉన్నా తెలుసుకోవాలి, పరిష్కరించాలి. తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని, నిర్లక్ష్యంగా ఎవరూ వ్యవహరించవద్దని మంత్రి హెచ్చరించారు. భోజనం నాణ్యతపై ప్రతివారం తల్లిదండ్రులకు ఫోన్ చేయాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యాబోధన తీరు, పాఠశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. ప్రతి పాఠశాల తనకు ముఖ్యమేనని, అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని, అంగన్ వాడీ కేంద్రం పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఘటన నేపథ్యంలో విద్యార్థులకు అందే మధ్యాహ్న భోజనం పథకంపై ఇటీవల సమీక్షించిన మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలించాలని, బాగుందని నిర్థారించాకే విద్యార్థులకు పెట్టాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఒక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. భోజనం గురించి విద్యార్థులు చెబితే తల్లిదండ్రులు వెంటనే లీప్ యాప్ ద్వారా ఫిర్యాదులు, సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటుచేయాలని ఆదేశించారు.



# వైసీపీలో మహిళలకు ప్రాధాన్యత

- పదవులు కల్పించిన వైసీపీ అధినేత జగన్ కు మనస్పూర్తిగా ధన్యవాదాలు
- డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ



గాంధీనగర్ మార్చి 17 మనం న్యూస్: తనకు ఐదు సంవత్సరాలు డిప్యూటీ మేయర్ పదవి కల్పించిన వైసీపీ అధినేత వైయస్ జగన్ కు డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ధన్యవాదాలు తెలిపారు.. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను ఇవ్వడం సంతోషకరమని చెప్పారు.. కార్పొరేషన్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పదవులు ఇచ్చిన జగన్ కు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన చాంబర్లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేటర్ గా సీటు ఇచ్చి గెలిపించి డిప్యూటీ మేయర్ పదవిలో ఉండేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వైసిపి అధినేత జగన్, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.. తన తండ్రి ఆళ్ల చల్లారావుకి దేవినేని నెహ్రూ రాజకీయ ఎదుగుదలను ఇస్తే తనకు అవినాష్ అండగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు.. కార్పొరేటర్ గా 15వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు డిప్యూటీ మేయర్ గా నగరాభివృద్ధి మరియు కృష్ణలంక ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వైసీపీ హయాంలో పూర్తి చేశామని చెప్పారు.. మేము చేసిన పనులకు కూటమి నేతలు కొబ్బరికాయలు కొట్టుకోవడం తప్ప వారు చేసిన నిజమైన అభివృద్ధి ఏమీ లేదన్నారు.. మేము చేసిన అభివృద్ధి చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేసిన కూటమి నేతలు ముందుకు రావడం లేదన్నారు.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దగ్గరకు రావచ్చని నాకు అన్ని విధాల తోడుగా ఉన్న డివిజన్ ప్రజలందరికీ మరొక్కసారి ధన్యవాదాలు చెప్పారు.

# కాటమరాజు స్వామి తిరునాళ్ల భక్తి, సంప్రదాయం, విశ్వాసాల కలయిక



(మార్కాపురం,మార్చి, 17,మనం న్యూస్): మార్కాపురం జిల్లాపెద్దారవీడు గుండంచర్ల గ్రామంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన పురాతన పుణ్యక్షేత్రం వేనూతల కాటమరాజు స్వామి తిరునాళ్ల భక్తి, సంప్రదాయం, విశ్వాసాల సమ్మేళనంగా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వేనూతల కాటమరాజు తిరునాళ్లు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు.. యాదవుల ఇలవేల్పు కాటమరాజు, గంగాభవాని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, పట్టువస్త్రాల సమర్పణతో ఈ తిరునాళ్లు 3 రోజులకు పైగా సాగనున్న నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని పునీతులు కావాలన్నారు.. కాటమరాజు స్వామి మహిమ గురించి ప్రస్తావిస్తూ, పశువుల పరిరక్షణ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ధైర్యవంతుడు, ధర్మపరుడు అయిన కాటమరాజు ప్రజల మనసుల్లో దేవతాస్వరూపంగా నిలిచారని తెలిపారు. ప్రతి సంవత్సరం తిరునాళ్ల రూపంలో కాటంరాజు మహిమను స్మరించుకుంటూ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

# ఆంధ్రా హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్త దాన శిబిరం



మైలవరం మార్చి 17 మనం న్యూస్: స్థానిక ఎల్ బి ఆర్ సి ఈ కళాశాల యన్.యస్.యస్. యూనిట్, మరియు ఆంధ్రా హాస్పిటల్ , భవానీపురం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ప్రిన్సిపాల్ కె.అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు రక్త దానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చుని తద్వారా వారి జీవితంలో వెలుగులు నింపవచ్చని ఆరోగ్యవంతులు గా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని తెలిపారు. అలాగే స్వచ్ఛందంగా రక్త దానం చేయటం వల్ల ప్రమాదాలలో ఉన్న వారి జీవితానికి తిరిగి పునర్జన్మను ప్రసాదించవచ్చని రక్త దానంలో ఉన్న అపోహలను తొలగించుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్త దానం చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిది అలాగే మన శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి కావడానికి ఉపయోగపడు తుందని తెలిపారు. ఆంధ్రా హాస్పిటల్ దిలీప్, భవానీపురం బ్రాంచి విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పతి అవటానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రిలో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యస్.యస్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమం లో 75 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. రక్త దానం చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో యల్.బి.ఆర్.సి.ఇ. యన్.యస్ .యస్ ప్రోగ్రాం అధికారి బి.శివ హరి ప్రసాద్, ఎస్ .ఉమామహేశ్వర రెడ్డి, ఆంధ్రా హాస్పిటల్ కోఆర్డినేటర్ యమ్.సంతోష్ మరియు వారి సిబ్బంది, కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



- **ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలి**
- **ఎసిపి తిలక్**

నందిగామ,మార్చి,17,(మనం న్యూస్): శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,ట్రాఫిక్ పద్దతులు,నియమాలు ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించాలని నందిగామ ఎసిపి ఎ.బి.జి తిలక్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళలో,గాంధీ బోమ్మ సెంటర్ లో ఎసిపి అద్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ ట్రాఫిక్ ప్రత్యేక డ్రైవ్ లో వాహనదారులకు ఎసిపి తిలక్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ వాహన దారులు కచ్చితంగా వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్, సిబుక్ కలిగి ఉండాలని,తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కొరారు,నందిగామ డివిజన్ కేంద్రంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా అనేక సమస్య పరిష్కరిస్తున్నామని తిలక్ వివరించారు. దోంగతనాలు అరికట్టేందులు నిఘా ఎర్పాటు చేశామని తెలిపారు.అనంతరం నందిగామ సిఐ వైవియల్ నాయడు మాట్లాడుతూ హైవే ప్రాతం కావడంతో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని,నిత్యం సిసి కెమేరాలతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ చేసిన సెంట్రల్ ఎమ్మెల్యే



విజయవాడ సెంట్రల్ మార్చి 17 (మనం న్యూస్): మంగళవారం 26వ డివిజన్ మాచవరం ఎస్ ఆర్ ఆర్ కళాశాల వద్ద చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి సౌజన్యంతో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరు వ్యాపారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాము అని, గత వైసీపీ ప్రభుత్వ కాలంలో చిన్న వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా కాల్ మనీ వ్యాపారాల బారిన పడిన పరిస్థితులు ఉన్నాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్న వ్యాపారులకు బ్యాంకుల ద్వారా ఎటువంటి ష్యూరిటీ లేకుండానే రుణాలు అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని, చిరు వ్యాపారులకు మొదటి దశలో ₹15,000 రుణం, తదుపరి దశల్లో ₹30,000 నుండి ₹60,000 వరకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకున్నామని.అంతేకాకుండా, చిరు వ్యాపారులకు ఉచితంగా తోపుడు బండ్లు (స్ట్రీట్ వెండింగ్ కార్ట్స్) అందజేస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, స్ట్రీట్ వెండర్లపై వేధింపులు లేకుండా కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేసి, ఆ జోన్లలోనే వ్యాపారం చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని.ఈ జోన్ల ద్వారా వ్యాపారులు కూరగాయలు, ఆహార పదార్థాలు మరియు ఇతర వ్యాపారాలు స్వేచ్ఛగా చేసుకునే అవకాశం ఉందని, పేదల సంక్షేమం కోసం అన్ని విధాలుగా అండగా ఉండటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని..తాను నియోజవర్గంలో ఇప్పటివరకు దాదాపు 600 తోపుడు బండ్లు తన స్వంత ఖర్చుతో కొనుగోలు చేసి చిన్న వ్యాపారులకు అందజేసినట్లు, స్థానిక పార్టీ నాయకులతో కలిసి వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, చిన్న వ్యాపారులు ఆర్థికంగా బలపడే వరకు ప్రభుత్వం మరియు పార్టీ, తాము ఎల్లప్పుడూ అండగా ఉంతామని తెలియజేసారు...ఈ కార్యక్రమంలో:- డివిజన్ ఇంచార్జ్ వల్లభనేని సతీష్, డివిజన్ అధ్యక్షులు తోట. పాండు, విజయ్ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ కడియం ప్రకాష్, డివిజన్ కార్యదర్శి కారంపూడి సత్య, ఆళ్ల శ్రీకాంత్, శశి, అనపర్తి శివప్రసాద్, దుర్గారావు, మూర్తి, ఈనాది కాళిదాసు, కొల్లా రమేష్, ఆరాధ్యుల విజ్జి, ఆటో రాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు...

# ముస్లిం మైనార్టీలకు తోఫా కిట్ల పంపిణీ చేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ మార్చి 17 (మనం న్యూస్ ): మంగళవారం 62వ డివిజన్ పాయకాపురం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఇప్పటికే 20 రోజులు పూర్తవగా, రంజాన్ పండుగ రానున్న నేపథ్యంలో ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,రంజాన్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలో సుమారు 15,000 ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేయడానికి తన సొంత నిధులతో పాటు పార్టీ నాయకులతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నట్లు, 62వ డివిజన్ లో 400 మంది ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను అందజేస్తున్నామని, అల్లా ప్రసాదించిన శక్తి మేరకు మైనార్టీ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి అభ్యున్నతికి కృషి చేస్తామని, ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో:- మాజీ కార్పొరేటర్ పైడి. తలసి, డివిజన్ అ ధ్యక్షులు జలకం రాజా, ప్రధాన కార్యదర్శి మరియ బాబు, డివిజన్ ఇంచార్జ్ పైడి శ్రీను, సీనియర్ నాయకురాలు బోను వెంకాయమ్మ, రౌతు మంగరాజు, సూరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# డ్వాక్రా మహిళలకు కమ్యూనిటీ భవనం ప్రారంభించిన సెంట్రల్ ఎమ్మెల్యే



విజయవాడ సెంట్రల్ మార్చి 17 (మనం న్యూస్ ): మంగళవారం 28వ డివిజన్ భానునగర్ 3వ లైన్లో డ్వాక్రా మహిళల సమావేశాల కోసం నిర్మించిన డ్వాక్రా భవనాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు, తాను శాసనసభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ నాయకులు మరియు పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు..ఇప్పటివరకు దాదాపు ₹300 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు, గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన డివిజన్ల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, భానునగర్ వంటి ప్రాంతాల్లో గతంలో గుంతలమయమైన రోడ్లు, మురికిగా ఉన్న పరిస్థితిని పూర్తిగా మార్చి, ప్రస్తుతం సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు...ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామని, డ్వాక్రా మహిళల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా ఆ దిశలో భాగమని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్పొరేటర్లు, నాయకులు సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు గుర్తుచేశారు, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి మరింత వేగవంతమైందని, నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ను సమస్యల రహితంగా మార్చి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, భానునగర్ ఇప్పటికే అభివృద్ధిలో ముందంజలో నిలిచిందని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో:- 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ, డ్వాక్రా మహిళలు, అధికారులు పాల్గొన్నారు.



# రంజాన్ విశిష్టతతో టీచర్స్ కు ఉగాది కానుక
## ఎన్ ఆర్ ఐ స్కూల్ ఇఫ్తార్ విందులో పాల్గొని టీచర్స్ కు చీరలు
## బహుకరించిన అల్తాఫ్ బాబా



ఇబ్రహీంపట్నం,మార్చి, 17,మనం న్యూస్ః కొండపల్లి పట్టణం లో ఎన్నారై విద్యాసంస్థల ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ పిల్లలకు సర్వమత సమ్మేళనం గురించి తెలిసే విధంగా అన్ని మతాలను గౌరవించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. స్కూల్లో చదివే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అల్లాను ప్రార్థించారు. అనంతరం ఉగాది పండుగ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలులకు పట్టు చీరలను బహుకరించారు అల్తాఫ్ బాబా. రంజాన్ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎలాగైతే కొత్త బట్టలు ఇస్తామో అలాగే ఉగాది కానుగుగా సోదరిమణులుగా భావించి వీరికి చీరలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం అల్తాఫ్ బాబా ను ప్రిన్సిపల్ నాగరత్న, టీచర్స్ ఆత్మీయంగా శాలువాతో సత్కరించి మెమొంటో బహుకరించారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ నాగ సుధా, ఫరీదా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# గ్యాస్ కంపెనీని సందర్శించిన బిజెపి నేతలు

జగ్గయ్యపేట మార్చ్ 17 మనం న్యూస్ః పట్టణంలో గ్యాస్ సరఫరా తీరుతనులను బిజెపి నేతలు పరిశీలించారు. జగ్గయ్యపేట పట్టణంలో ఇటీవల ఎల్పీజీ గ్యాస్ కొరతపై వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగ్గయ్యపేట బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుల నాయకత్వంలో ఒక బృందం స్థానిక సంతోషి మాత గ్యాస్ కంపెనీ గోదాంను సందర్శించి పరిస్థితిని పరిశీలించింది. ఈ సందర్భంగా గ్యాస్ సంస్థ ప్రతినిధులు ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. సరఫరా సక్రమంగా కొనసాగుతోందని, వినియోగదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట బీజేపీ నేతలు మాట్లాడుతూ , గ్యాస్ కొరతపై అపోహలను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

# పశువుల కాపరులకు చేయూతను అందించే ఉద్దేశ్యంతో
# జాతీయ పశువ్యాది నియంత్రణా పధకం ఏర్పాటు



విజయవాడ, మార్చి, 17,(మనం న్యూస్)ః నాలుగు నెలల వయస్సు గల ఆవు గేదె జాతి పశువులకు మరియు దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహణ, పశుసంవర్ధక శాఖ అధికారులచే పశుపోషకులు ఇంటి వద్దనే ఏప్రిల్ 29వ తేదీ వరకూ టీకాలు కార్యక్రమం ఉంటుందనిపశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు తెలిపారు.

4 నెలల వయస్సు గల ఆవు, గేదె జాతి పశువుల్లో మరియు దూడల్లో గాలి కుంటు వ్యాధి సోకుతుందని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు చెప్పారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను ప్రతీ రోజూ మొదలుకుని ఏప్రిల్ 29వ తేదీ వరకూ పశుపోషకుల ఇంటి వద్దనే పశుసంవర్ధక శాఖ సిబ్బంది అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని పశువుల కాపరులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని చెప్పారు.

గాలికుంటు వ్యాధి సోకడానికి ప్రధాన కారణం పశువులు బలహీనంగా ఉండడం, రోగనిరోధకశక్తి తక్కువుగా ఉండడం అన్నారు. సంకరజాతి పశువుల్లో వ్యాధి ఎక్కువ అన్నారు. గాలికుంటు వైరస్ ద్వారా సోకుతుందన్నారు. దీనికి నివారణే మార్గం అన్నారు. గాలికుంటు తీవ్రత వలన పాలదిగుబడి తగ్గడం, పశువులు ఈసుకు పోవడం, ఎద్దులు గిత్తలలో పొలం పనుల సామర్థ్యం తగ్గడం, దూడలు అయితే మరణించడం జరుగుతుందని చెప్పారు. దీనివలన పశుపోషకులకు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు. గాలికుంటు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని జిల్లాలకు 83 లక్షల 69 వేల 700 డోసుల వ్యాధి నిరోధక టీకాలను పంపిణీకి సిద్ధం చేశామని చెప్పారు. పశుపోషకులు ఇంటివద్దనే అందించే టీకాల ప్రక్రియను పశువుల కాపరులు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.

పశువులలో పుండ్లు ఏర్పడడం, కలుషిత మేత, దాణా, నీరు సేవించడం, మలమూత్ర వ్యాధుల వలన గాలికుంటు వ్యాధి వైరస్ వ్యాపిస్తుందని సంచాలకులు వివరించారు. వ్యాధి నిర్ధారణకు ప్రధానమైన అంశాలు పశువుల్లో శరీర ఉష్ణోగ్రత 104-106 డిగ్రీల ఫారెన్ హీట్ ఉండడం. నోటిలో బొబ్బలు రావడం, అవి 24 గంటలు చితికి పోవడం, దీనివలన నొప్పి ఏర్పడడం, మేత తినలేకపోవడం, నోటి నుండి చొంగ కారుతుందని చెప్పారు. అంతే కాకుండా గిట్టల మధ్య బొబ్బల వలన పశువులు నడవలేవన్నారు. పొదుగు వ్యాధి రావడం, బ్యాక్టీరియా బొబ్బలను ఆశించడం, ఛీముతో కూడిన పుండ్లు తయారై పశువులు అస్వస్థతకు లోను అవుతాయని చెప్పారు. చూడి ఉన్న పశువుల్లో గాలికుంటు వలన గర్భస్రావం కలుగుతుందని చెప్పారు.

సంకర జాతి పశువుల్లో రక్తహీనత శ్వాస పీల్చుకోలేక పోవడం, రొప్పు రావడం, ఎండ వాతావరణ వేడి తట్టుకోలేక పోవడం వంటి లక్షణాల వలన పశువులు నీరసిస్తాయని చెప్పారు. సంకర జాతి పశువుల్లో ఎక్కువుగా కనపడే గాలికుంటు వ్యాధి దుష్ఫలితాల నుండి పశువులు కోలుకోవడానికి సుమారు 6 మాసాల సమయం పడుతుందని చెప్పారు.

4 నెలల వయస్సు పైబడిన ఆవు గేదె జాతి పశువులకు మరియు దూడలకు ఏప్రిల్ 29వ తేదీ వరకూ ఉచితంగా టీకాలు అందిస్తామన్నారు. ప్రధానమైన మొదటి రౌండ్ లో 30 రోజులు, రెండవ రౌండ్ లో మిగిలిన పశువులకు టీకాలు వేస్తామన్నారు. తదుపరి 15 రోజుల పాటు బూస్టర్ డోస్ అందిస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశువుల కాపరుల ఇంటి వద్దనే ఉచితంగా టీకాలు ఇస్తారని చెప్పారు.


కావున పశుపోషకులు అందరూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ విలువైన పశువులను కాపాడుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు తమ ప్రకటనలో పశువుల కాపరులకు విజ్ఞప్తి చేశారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన తన్నీరు

జగ్గయ్యపేట మార్చి 17 మనం న్యూస్ః వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం లో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సంస్థాగత కమిటీలో వివిధ అనుబంధ విభాగాల ద్వారా 10500 మంది పైగా నియమించడం జరిగిందని, అలాగే నియోజకవర్గంలో పలు అంశాలపై వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు కొండబోలు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జంక్షన్ బస్ స్టేషన్ లో దివ్యాంగా
# శక్తి పథకం ప్రారంభించనున్న ఎమ్మెల్యే



హనుమాన్ జంక్షన్ : మార్చి 16 ( మనం న్యూస్ )ః దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి 18 న ఉదయం 11:30 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు.ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హనుమాన్ జంక్షన్ ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ఉదయం 11:30 గంటలకు పథకాన్ని ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా దివ్యాంగ లబ్ధిదారులతో కలిసి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ, ఒక లబ్ధిదారునికి తొలి ఉచిత టికెట్ను అందజేసి పథకాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటల నుండి 12:15 గంటల వరకు బస్ ప్రయాణం నిర్వహించబడుతుంది. అనంతరం, బస్సులో ప్రయాణించిన లబ్ధిదారులకు నిర్ణీత ప్రభుత్వ వసతి కేంద్రంలో భోజన ఏర్పాట్లు చేయబడినవి. అదేవిధంగా,గన్నవరం ఒపీడీఓకార్యాలయంలో మరో బృందం దివ్యాంగులతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొననున్నారు. అదేవిదంగా ఈ పథకం గురించి ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులతో సమావేశం అయి మీడియాకి వివరిస్తారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ తమీమ్







గుంటూరు, మార్చి 17,(మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మార్చి 18వ తేదిన మంగళగిరిలో పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా , పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్మంగళవారం మంగళగిరిలో ఏర్పాట్లు పరిశీలించారు. 'దివ్యాంగ శక్తి' దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యం ప్రారంభించి, వారితో కలసి మంగళగిరి నుండి ఉండవల్లి వరకు ప్రయాణించే అవకాశాలు, అందుకు తగిన ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ ఎం సామ్రాజ్యం,అదనపు ఎస్పీ జి.వి. రమణ మూర్తి, ఎం.టి.ఎం.సి మున్సిపల్ కమిషనర్ అలీం భాషా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.పలు అంశాలపై చర్చించారు. (అమరావతి, మనం న్యూస్)

# సిఎస్ తో భేటీ అయిన న్యూఢిల్లీ నేషనల్ డిఫెన్స్ కళాశాల ప్రతినిధి బృందం



(అమరావతి, మార్చి17,మనం ప్రతినిధి): న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్సు కళాశాలకు చెందిన ఎంవి పటేల్ (ఖ్బుజూ)(అతి విశిష్ట సేవా మెడల్)నేతృత్వంలో 16 మంది ప్రతినిధులతో కూడిన బృందం మంగళవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తో భేటీ అయింది.నేషనల్ డిఫెన్సు కళాశాల ప్రతినిధి బృందం ప్రతి యేటా వారి కోర్సు అధ్యయనంలో భాగంగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి,ఇతర అంశాలను అధ్యయనం చేయడం జరిగుతుంది.దానిలో భాగంగా ఈబృందం ఎపిలోని విశాఖపట్నం స్మార్ట్ సిటి అభివృద్ధి,అమరావతి ప్రజా రాజధాని అభివృద్ధి తదితర ప్రాంతాలను నేరుగా సందర్శించి అక్కడ జరిగే అభివృద్ధిని అధ్యయనం చేయనుంది.ఈపర్యటనలో భాగంగా ఎన్డిసి బృందం సిఎస్ తో భేటీ అయి అమరావతి నూతన రాజధాని నిర్మాణంలో ఎదురవుతున్న సవాళ్ళను ప్రభుత్వం అధికమిస్తూ నిర్మాణ పనులను ఏవిధంగా ముందుకు తీసుకువెళుతున్నదీ సిఎస్ ను అడిగి తెల్సుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే ఒక ఉత్తమమైన ఆధునిక రాజధానిని నిర్మించేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటూ శర వేగంగా ప్రజా రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళుతోందని ఎన్డిసి బృందానికి వివరించారు. రాష్ట్ర విభజనతో ఎదురవుతన్న అనేక ఆర్ధిక పరమైన ఇబ్బందులను అధికమిస్తూ రాష్టానికి ఒక బృహత్తరమైన రాజధాని ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్దఎత్తున నిధులు సమీకరించి ప్రపంచ స్థాయి సౌకర్యాలతో కూడిన నూతన రాజధాని నగరాన్ని నిర్మించడం జరుగుతోందని స్పష్టం చేశారు.రహదార్లు,ఇతర మౌలిక సదుపాయాలన్నిటినీ శరవేగంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని సిఎస్ వివరించారు.కేవలం రాజధాని నిర్మాణమే కాకుండా రాష్ట సర్వతో ముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రాంతాల్లో తగిన అభివృద్ధికి కృషి చేయడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో శాఖపట్నం,రాజమండ్రి,విజయవాడ, తిరుపతి,కర్నూల్,కడపల్లో విమానాశ్రయాలు ఉండగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో అందుబాటులోకి రానుందని తెలిపారు.ఎపి జనాభా కంటే సుమారు రెట్టింపు స్థాయి జనాభా కలిగిన మహారాష్ట్రతో సమానంగా ఎపిలో విమానాశ్రాయలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్డిసి ప్రతి యేటా 47 వారాల జాతీయ భద్రత మరియు వ్యూహాత్మక అధ్యయన కోర్సును నిర్వహిస్తుందని ఇది ప్రతి సంవత్సరం జనవరి మొదటి వారంలో ప్రారంభమై డిసెంబర్ మొదటి వారంలో ముగుస్తుందని వివరించారు.ఈ కోర్సులో భాగంగానే వివిధ రాష్ట్రాలను మరియు విదేశాలను సందర్శించడానికి విస్తృతంగా పర్యటించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఇక్కడ కోర్సు సభ్యులు రాష్ట అధిపతులను మరియు ముఖ్యమైన నిర్ణయాధికారులను కలుసుకుని ఆ రాష్ట్రం,దేశం యొక్క రాజకీయ, సామాజిక మరియు వ్యూహాత్మక పరిస్థితులను అర్థం చేసుకుంటారని చెప్పారు.ముఖ్యంగా ఆర్థిక భద్రత,శాస్త్ర సాంకేతిక రంగాలపై అధ్యయనం,ప్రపంచ సమస్యలు,అంతర్జాతీయ భద్రతా వాతావరణం,భారతదేశ వ్యూహాత్మక పొరుగు ప్రాంతం,జాతీయ భద్రత కోసం వ్యూహాలు మరియు నిర్మాణాలు వంటి అంశాలను అధ్యయనం చేయడం జరుగుతుందని పాటిల్ పేర్కొన్నారు. ఈసమావేశంలో బ్రిగేడియర్లు ఇంతియాజ్ అహ్మద్ ఖాన్,కిష్ణకాంత్ శర్మ,రోహిత్ చలపతి,బినేష్ కుమార్ పాండా,రవీంద్ర సింగ్ చేమ,బ్రిగేడియర్ జనరల్ సెబ్సడే దూబా యున్టిసో(ఖ్ఛిఖజీఛ్ఢి ృఖ్టు ఞజీటౌ)కమాండర్ జతిన్ సింగ్,ఎయిర్ కమాండర్ అలెగ్జాండర్ మాధ్యూ,కల్నల్ లు అజయ్ గురుంగ్,కీనెత్ ఆర్ హెర్రింగ్ డైన్(ఓ్ఖ్టుజి ఖ ఏ్ఛటటజీుఖీజ్ఛి)తో పాటు ప్రియం వదా శర్మ,డిఐడి అరుణ్ సింగ్,రాజశేఖర్ ఎన్,లెప్టెంట్ కల్నల్ జమ్ షిద్ ఖలిలోవ్తదితర ప్రతినధి బృందం ఉన్నారు.



# సిఎస్ తో భేటీ అయిన తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా

అమరావతి, మార్చి,17,మనం ప్రతినిధి): తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా (ఖీఅఖిఅ)మేజర్ జనరల్ అజయ్ మిశ్రా నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.సాయి ప్రసాద్ తో మర్యాద పూర్వకంగా భేటి అయింది.ఈసందర్భంగా రాష్ట్రంలో ఆర్మీ సంబంధిత యూనిట్లు ఇతర అంశాలకు సంబంధించి భూములు కేటాయింపు తదితర అంశాలపై వారు సిఎస్ తో చర్చించారు. ఈకార్యక్రమంలో కల్నల్ సురేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



